మంగళవారం 25-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 375, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



కొండల్లో నడుద్దామని వెళ్లి దారి తప్పాడు

వివరాలు 4లో



ప్రింటింగ్ ప్రెస్ నుంచే పేపర్ రాశారు

వివరాలు 3లో




ఇదో కొత్త మోసం.. కాల్ చేసి భయపెడుతారు

వివరాలు 4లో



నిజంగా అంతధైర్యం చేసిందా?

వివరాలు 5లో

## ఎంపీగా ప్రమాణం చేసిన మోడీ

- 18వ లోక్‌సభ సమావేశాలు ప్రారంభం
- తొలి రోజు 280 మంది ఎంపీలు ప్రమాణం
- మిగిలిన వారితో నేడు ప్రమాణస్వీకారం

ముందడుగు జాతీయం:

దేశంలో 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ సభ్యులతో ప్రమాణస్వీకార కార్యక్రమం చేపట్టారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోడీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయిస్తున్నారు. తొలి రోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు.

విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు.



మొన్నటివరకు మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.



## 50 ఏళ్ల ఎమర్జెన్సీ వ్యాఖ్యలు ఇప్పుడెందుకు

- ప్రజలను మభ్యపెడుతున్న మోడీ
- ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు
- కాంగ్రెస్ అధినేత మల్లిఖార్జున ఖర్గే

ముందడుగు జాతీయం:

ప్రధాని నరేంద్ర మోడీ ఎమర్జెన్సీపై పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. ఖర్గే మీడియాతో మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం విధించిన ఎమర్జెన్సీ గురించి ప్రధాని నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ విధిస్తున్నామని ప్రకటించిన అనంతరం ప్రభుత్వం దానిని అమలుచేసిందన్నారు. కాని భాజపా పాలనలో ప్రధాని మోదీ ఎమర్జెన్సీని ప్రకటించకుండానే దానిని కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి మాటలతో ప్రజలను మభ్యపెడుతూ ఆయన ఎంతకాలం అధికారంలో కొనసాగాలని మిగతా 2లో

## హైకోర్టు తీర్పు ఇచ్చాకే మా నిర్ణయం

- కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో లభించని ఊరట
- నేడు బెయిల్ స్టేపై ఢిల్లీ హైకోర్టు నిర్ణయం

ముందడుగు ఢిల్లీ:

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. ఈ అంశంపై హైకోర్టు నిర్ణయం వెలువడ్డాకే తమ తీర్పు ఉంటుందని.. అప్పటివరకు వేచి ఉండాలని న్యాయస్థానం సూచించింది. ఒకవేళ ఆదేశాలు ఇస్తే అది ముందస్తు తీర్పే అవుతుందని అభిప్రాయపడింది. దీంతో కేజ్రీవాల్ ప్రస్తుతానికి తీహార్ జైలుకే మిగతా 2లో



## బెండకాయలు కేజీ రూ.650, కాకరకాయలు కేజీ రూ.1000

### బ్రిటన్లోని భారతీయ స్టోర్స్ లో ధరల రేట్లు

ముందడుగు జాతీయం:

ప్రస్తుతం భారత్‌లోనూ నిత్యావసరాల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. కాని బ్రిటన్లోని భారతీయ స్టోర్స్‌లో కాకరకాయలు కేజీ రూ.1000, బెండకాయలు కేజీ రూ.650, ఆరు ఆల్ఫోన్సో మామిడికాయలు రూ.2,400.. ఈ ధరలు ఉన్నాయి. ఇప్పుడు దీనికి సంబంధించిన ఒక వీడియో వైరల్‌గా మారింది. ఢిల్లీకి చెందిన చావి అగర్వాల్ ప్రస్తుతం లండన్‌లో మిగతా 2లో



ముందడుగు
మంగళవారం, 25-6-2024, హైదరాబాద్

## 50 ఏళ్ల ఎమర్జెన్సీ వ్యాఖ్యలు
# ఇప్పుడెందుకు

మొదటిపేజీ తరువాయి

ప్రయత్నిస్తారు? అని ఖర్గే ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య నిబంధనలను ఉల్లంఘిస్తోందని, అందుకే భాజపాకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని పార్టీలు ఏకమయ్యాయని పేర్కొన్నారు. లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ "అత్యవసర పరిస్థితి ఏర్పడి రేపటికి 50 ఏళ్లు పూర్తవుతాయి. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఓ మచ్చలా మిగిలిపోయింది. 50ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదు" అని అన్నారు. విపక్ష ఎంపీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ "ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలి" అని ప్రధాని హితవు పలికారు.

## హైకోర్టు తీర్పు ఇచ్చాకే మా నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

పరిమితం కావాల్సి ఉంటుంది. మద్యం కుంభకోణం కేసులో ట్రయల్ కోర్టు తనకు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు మధ్యంతర స్టే ఇవ్వడాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, విక్రమ్‌చౌధరీలు హాజరుకాగా.. ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ రాజు వాదనలు వినిపించారు.

ట్రయల్ కోర్టు బెయిల్ ఆర్డర్ చూడకముందే హైకోర్టు స్టే ఇవ్వగలిగినప్పుడు.. మీరెందుకు (సుప్రీం ధర్మాసనం) హైకోర్టు ఆర్డరుపై స్టే విధించలేరు? అని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. అంతేకాకుండా హైకోర్టు అలా స్టే విధించడం ఊహించని విషయమన్నారు. కింది కోర్టులో తనకు అనుకూల తీర్పు వచ్చినప్పుడు ఎందుకు వేచి ఉండాలని వాదించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు నిర్ణయం కాస్త అసాధారణంగానే కనిపిస్తోందని.. అయినప్పటికీ ఒకవేళ హైకోర్టు తప్పిదం చేస్తే తాము దాన్ని పునరావృతం చేయాలా? అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఒకరోజు వేచిచూడడం వల్ల ఇబ్బంది ఏముందని, జూన్ 26న దీనిపై విచారణ చేపడతామని తెలిపింది. మరోవైపు కేజ్రీవాల్ బెయిల్ స్టేపై ఢిల్లీ హైకోర్టు మంగళవారం నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది.

# కొండల్లో నడుద్దామని వెళ్లి దారి తప్పాడు

## బయటపడటానికి 10 రోజులు పట్టింది ▪ నీరు తాగి ప్రాణాలు కాపాడుకొన్నాడు

ముందడుగు జాతీయం:

ఒక వ్యక్తి సరదాగా హైకింగ్‌కు(కొండల్లో నడవటం) వెళదామనుకొని బయల్దేరాడు కొంత దూరం వెళ్లగానే మార్గం తప్పాడు. తిరిగి అతడు ఆ పర్వతాల నుంచి బయటపడటానికి 10 రోజులు పట్టింది. రోజుకు కొంత నీరు, అక్కడక్కడా దొరికే వైల్డ్ బెర్రీలతో మాత్రమే ప్రాణాలు నిలుపుకొన్నాడు. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన లూకాస్ మెక్లిష్ అనే వ్యక్తి జూన్ 11న సరదాగా ది శాంటక్రజ్ పర్వతాలపైకి ఓ మూడు గంటల పాటు హైకింగ్‌కు వెళదామనుకొన్నాడు. అతడు కొద్దిసేపు నడిచాక దారి తప్పాడు.



ముఖ్యంగా ఆ మార్గంలో ఉండాల్సిన గుర్తులు కార్చిచ్చు కారణంగా ధ్వంసమయ్యాయి. దీంతో అతడు తీవ్ర గందరగోళానికి గురయ్యాడు. అతడు కుటుంబసభ్యులు జూన్ 16 వరకు ఎదురుచూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెక్లిష్ కోసం గాలింపుచర్యలు చేపట్టారు. ఎవరో సాయం కోసం అరవడం గమనించినా.. కచ్చితంగా అతడు ఎక్కడ ఉన్నాడో గుర్తించలేకపోయారు. కొన్ని రోజులపాటు గాలించినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో గత వారం పలు డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. అతడు పురాతన బిగ్ బేసిన్ రెడ్‌ఉడ్ స్టేట్ పార్క్‌లో చిక్కుకుపోయినట్లు గుర్తించారు. అత్యంత నీరసంగా ఉన్న పరిస్థితుల్లో అతడిని రక్షించారు. అతడి వద్ద ఓ ఫ్లాష్ లైట్, ఫోల్డింగ్ సిజర్స్, బూట్లు మాత్రమే ఉన్నాయి. చిన్నచిన్న సెలయేర్లలో పారే నీటిని రోజుకు ఒక గ్యాలన్ తాగి ప్రాణాలు కాపాడుకొన్నాడు. అడవిలో అక్కడక్కడా లభించే వైల్డ్ బెర్రీస్‌తోనే పొట్టపోసుకొన్నట్లు మెక్లిష్ చెప్పాడు. అమెరికాలోని ఇలాంటి చిక్కటి అడవుల్లో తప్పిపోతే ప్రాణాలతో బయటపడటం చాలా కష్టం.

## సఫోలా మ్యూస్లీతో తన బ్రేక్‌ఫాస్ట్ పోర్ట్ ఫోలియోను విస్తరించిన మారికో

ముందడుగు హైదరాబాద్:

భారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన మారికో, పెద్దల బ్రేక్ ఫాస్ట్ విభాగంలో బ్రాండ్ వాటాను పెంచే లక్ష్యంతో ఫ్లేవర్ పాప్స్ తో సఫోలా మ్యూస్లీని ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఏళ్లుగా సఫోలా తన విస్తృత అల్పాహార శ్రేణితో అగ్రగామిగా నిలిచింది. ఓట్స్ లో #భారతదేశ నంబర్ 1 బ్రాండ్‌గా అవతరించింది. పీనట్ బట్టర్, తేనె మొదలైన వర్గాలకు పొడిగింపులను ప్రారంభించింది. ఈ కొత్త ఉత్పత్తుల విడుదల గురించి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ - ఇండియా & ఫుడ్స్ బిజినెస్ (మారికో లిమి టెడ్) వైభవ్ భంచావత్ మాట్లాడుతూ, "మ్యూస్లీ కేటగిరీలోకి మేం వేసిన అడుగు అనేది టేస్ట్ ఫస్ట్ ధోరణితో వినియోగదారులకు "బెటర్ ఫర్ యు" ఉత్పత్తులు




అందించాలన్న మా బ్రాండ్ విధానానికి అనుగుణంగా ఉంది. సౌకర్యవంతమైన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల అవసరం పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులు త మ అల్పాహారం ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండాలని కోరుకుంటున్నారని కూడా మేం అర్థం చేసుకున్నాం. .సఫోలా మసాలా ఓట్స్ ద్వారా ఓట్స్ ను ఉత్తేజపరిచే విధంగా చేయడంలో మేం సాధించిన విజయం వలెనే మ్యూస్లీ వంటి కొత్త వయస్సు వర్గానికి ఉత్సాహం, పరిచయాన్ని కలిగించే అవకాశాన్ని మేం గుర్తించాం. సువాసన మరియు తిరుగులేని క్రంచీ అనుభవం అందించే మా ప్రత్యేకమైన ఫ్లేవర్ పాప్‌ల ఫార్మాట్ ద్వారా వినియోగదారులకు ఆనందాన్ని అందించాలన్నది మా ఆలోచన. క్రంచ్ ఫ్లేవర్ పాప్‌లతో సఫోలా మ్యూస్లీ కింద విడుదల చేసిన ఈ ప్రసిద్ధ రుచులు వినియోగదారులకు "రోజంతా దూసుకెళ్లేందుకు వీలుగా వారి ఉదయాన్ని ప్రకాశవంతం చేయడానికి" సహాయపడతాయని మేం నమ్ముతున్నాం" అని అన్నారు.

# బెండకాయలు కేజీ రూ.650, కాకరకాయలు కేజీ రూ.1000

మొదటిపేజీ తరువాయి

నివసిస్తున్నారు. ఇండియన్ స్టోర్స్‌లో ఉన్న ధరలు చూసి, ఆమె ఆశ్చర్యపోయారు. ఒక స్టోర్‌లో సరకుల రేట్లు చూపిస్తూ ఇన్‌స్టాగ్రాంలో ఒక వీడియోను పోస్టు చేశారు. లేస్ మాజిక్ మసాలా ప్యాక్ భారత్‌లో రూ.20 ఉంటుందని, కానీ లండన్‌లో మాత్రం దాని ఖరీదు రూ.95గా ఉందని చెప్పారు. పన్నీర్ రూ.700 ఉందన్న ఆమె.. కూరగాయల ధరలను వెల్లడించారు. ఈ వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోంది. ఆ ధరలకు నెటిజన్ల మైండ్ బ్లాంక్ అయింది.

అక్కడి కరెన్సీ(పౌండ్ స్టెర్లింగ్)ని మన రూపాయల్లో పోల్చి చూస్తే.. ధరలు ఎక్కువగానే ఉంటాయని, అయితే రేట్లు మాత్రం కాస్త ఎక్కువేననే అభిప్రాయం వ్యక్తమైంది. బ్రిటన్ ప్రజలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమే కానీ, ఈ వీడియో కాస్త అతిగా ఉందని ఓ నెటిజన్ స్పందించారు. అక్కడ వ్యాపారం ప్రారంభిస్తే బెటరేమో అని మరికొందరు ఫన్నీగా బదులిచ్చారు. వచ్చే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. జీవన వ్యయ సంక్షోభం అక్కడి ప్రజల్ని ఇబ్బందిపెడుతోంది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడతామన్న హామీతో గద్దెనెక్కిన రిషి సునాక్‌కు మాంద్యం పరిస్థితులు ఎన్నికల వేళ తలనొప్పిగా మారాయి.




ముందడుగు
మంగళవారం, 25-6-2024, హైదరాబాద్

# ప్రింటింగ్ ప్రెస్ నుంచే పేపర్ రాశారు

- రెండు చోట్ల పేపర్ లీకైనట్లు సమాచారం
- ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలు
- యూపీ పేపర్ లీకేజీలో విస్తుగొలిపే వాస్తవాలు

ముందడుగు జాతీయం: వివిధ పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీకై, పరీక్షలు రద్దవుతుండటంతో ఎంతోమంది విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఓ వైపు 'నీట్ యూజీ-2024' ప్రవేశపరీక్షపై గందరగోళం నెలకొన్న వేళ.. ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 11న జరిగిన రివ్యూ ఆఫీసర్/ అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్న పత్రం లీకేజీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం నలుగురు ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు ప్రశ్నపత్రాన్ని లీక్ చేసినట్లు విచారణలో తేలింది. పేపర్ లీకవ్వలేదని తొలుత అధికారులు చెప్పినప్పటికీ.. టాస్క్‌ఫోర్స్ ముమ్మర దర్యాప్తుతో నాలుగు నెలల తర్వాత అసలు నిజాలు బయటపడ్డాయి.



### ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు

ఈలోగా ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వివేక్ ఉపాధ్యాయ, బిహార్‌కు చెందిన అమర్జీత్ అనే ఇద్దరు ఏజెంట్లు.. అభ్యర్థులను గుర్తించి, వారి ఉద్యోగహామీ ఇచ్చి.. ఒక్కొక్కరి నుంచి రూ.12 లక్షలు వసూలు చేశారు. ఫిబ్రవరి 8న.. అంటే అంటే పరీక్షకు మూడు రోజుల ముందు ఓ హోటల్‌కు వారందర్నీ పిలిపించారు. ప్రశ్నపత్రంతో సునీల్ హోటల్‌కు చేరుకున్న తర్వాత సుభాష్ ప్రకాశ్ కొంత మంది సాయంతో 'కీ' తయారు చేయించాడు. ప్రశ్నపత్రంలోని అంకెల వరుస క్రమంలో 'కీ'ని యథాతథంగా గుర్తుంచుకోవాలని అభ్యర్థులకు సూచించారు. 'కీ' ఫొటోలను మాత్రమే అభ్యర్థులకు ఇచ్చి వారందరికీ హోటల్ లోనే ఆశ్రయం కల్పించారు. పరీక్ష రాసిన వారిలో సుభాష్ ప్రకాశ్ కూడా ఉన్నాడు.

### ఏకంగా ప్రింటింగ్ ప్రెస్ నుంచే..

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌కు 950కి.మీ దూరంలోని ఓ ప్రింటింగ్ కేంద్రంలో ప్రశ్నపత్రాలను ముద్రిస్తున్నట్లు ప్రధాన నిందితుడు రాజీవ్ నారాయణ్‌కు సమాచారం అందింది. ఎలాగైనా లీక్ చేయాలనుకున్నాడు. దీని కోసం తన స్నేహితుడు విశాల్ దుబే సాయం తీసుకున్నాడు. అదే ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తున్న సునీల్ రఘువంశీ, విశాల్ స్నేహితులు కావడం రాజీవ్‌కు కలిసొచ్చింది. ఇద్దరూ కలిసి సునీల్‌ను ప్రలోభపెట్టారు. గతంలో విశాల్ దుబే, సునీల్ ఒకే కాలేజీలో చదువుకోవడం వల్ల అతడిని ఒప్పించడం చాలా సులువైంది. వృత్తిరీత్యా ఓ కన్సల్టేషన్ కార్యాలయంలో పని చేస్తున్న విశాల్, సుభాష్ ప్రకాశ్‌తో కలిసి వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థులను చేరుస్తుండేవారు. ఈ నలుగురు పేపర్‌ను లీక్ చేసేందుకు పన్నాగం పన్నారు. ఆర్‌వో/ఏఆర్‌వో ప్రశ్నపత్రం ప్రింటింగ్‌కు రాగానే సునీల్ మిగతా ముగ్గురికీ సమాచారం అందించాడు. కాపీలు కావాలంటే రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. ప్రశ్నపత్రాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వాటి ఫొటోలు తీసుకోరాదని షరతు విధించాడు. దీనికి మిగతావారంతా అంగీకరించారు. సరైన అవకాశం కోసం సునీల్ వేచి చూశాడు. ప్రింటింగ్ మధ్యలో ఏదైనా సమస్య వస్తే ఆ పేపర్‌ను చించేస్తారు. పక్కా ప్రణాళిక ప్రకారం మెషీన్‌లో సునీల్ సమస్య సృష్టించి.. పేపర్‌ను చించేసినట్లు నటించి.. అధికారుల కళ్లుగప్పి ప్రశ్నపత్రాన్ని రహస్యంగా ఇంటికి తీసుకొచ్చేశాడు. మిగతా ముగ్గురికి సమాచారం అందించాడు.

# ఎండ్ ఆఫ్ స్కామ్ సేల్ క్యాంపెయిన్ లయన్స్ పురస్కారం గెలుచుకున్న హెచ్‌డీఎఫ్‌సీ

ముందడుగు హైదరాబాద్: విజిల్ ఆంటీ - ఎండ్ ఆఫ్ స్కామ్ సేల్ క్యాంపెయిన్‌కు కేన్స్ లయన్స్ 2024లో రజత పతకాన్ని గెల్చుకున్నామని భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రకటించింది. నటి నోరా ఫతేహి, విజిల్ ఆంటీ నటించిన సోషల్ మీడియా క్యాంపెయిన్ ఇప్పటివరకు 28 మిలియన్లకు పైగా వ్యక్తులకు చేరగా, 22 మిలియన్ల వీక్షణలను పొందింది. డిజిటల్ మోసాలపై అవగాహన కల్పించడానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూపొందించిన కాల్పనిక సోషల్ మీడియా పాత్ర విజిల్ ఆంటీ.

HDFC BANK
We understand your world

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గ్రూప్ హెడ్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు డైరెక్ట్ టు కన్స్యూమర్ బిజినెస్ హెడ్ రవి సంతానం ఇలా అన్నారు, "మోసాలపై అవగాహన కోసం చేపట్టిన ఈ క్యాంపెయిన్ కేన్స్ లయన్స్‌ను గెలుచుకోవడం ద్వారా వినియోగదారులు డిజిటల్ మోసాలతో బాధితులుగా మారకుండా ఉండేందుకు, ఈ సమస్యపై అవగాహన కల్పించడంలో మా నిబద్ధతకు అద్దం పడుతుంది. ఈ గుర్తింపు మా ఏజెన్సీ భాగస్వాములైన ఎఫ్‌సీబీ కిన్నెక్ట్ అసాధారణమైన సృజనాత్మక ప్రతిభకు నిదర్శనం అన్నారు.

# రూ. 17,999తో ప్రారంభమయ్యే A3 Proప్రోని ఆవిష్కరించిన ఒప్పో

ముందడుగు హైదరాబాద్: ఒప్పో ఎ3 ప్రోని విడుదల చేస్తున్నట్లు ఒప్పో ఇండియా ప్రకటించింది. ఇది అన్ని రకాలగా మెరుగైన పనితీరును చూపిస్తూ, అద్భుతమైన ప్రీమియం డిజైన్‌ను కలిగి ఉంది. కొత్త A-సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లో డ్రాప్, ఇంపాక్ట్ రెసిస్టెన్స్ కోసం డ్యామేజ్ ప్రూఫ్ ఆల్-రౌండ్ ఆర్మర్ బాడీ, వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ కోసం ఐపి54 సర్టిఫికేషన్ మరియు చేతులు తడిగా ఉన్నప్పుడు కూడా వినియోగించేందుకు స్ప్లాష్ టెక్నాలజీ ఉన్నాయి. ఇది 120Hz అల్ట్రా బ్రైట్ డిస్‌ప్లే, ఏఐ లింక్‌బూస్ట్, ఏఐ ఎరేజర్ మరియు 45W సూపర్‌వూక్TM ఫ్లాష్ ఛార్జ్‌తో పాటు నాలుగేళ్ల జీవితకాలం కలిగిన పెద్ద 5,100ఎంఏహెచ్ హైపర్ ఎనర్జీ బ్యాటరీ వంటి అదనపు ఫీచర్లను కలిగి ఉంది.




### అత్యుత్తమ విశ్వసనీయత మరియు మన్నిక

డ్యామేజ్ ప్రూఫ్ ఆల్-రౌండ్ ఆర్మర్ బాడీ కలిగిన ఒప్పో A3 Pro కొత్త రీఇన్‌ఫోర్స్‌డ్ అంతర్గత నిర్మాణం, స్క్రీన్ కవర్ కోసం బ్లూ గ్లాస్ డబుల్ టెంపర్డ్ గ్లాస్ వంటి డ్రాప్-రెసిస్టెంట్ మెటీరియల్‌ల సూట్‌ను కలిగి ఉంది. ఇది ఫోన్‌పై రోజువారీ పడే నీటి చుక్కలను, ఇతర ప్రభావాలను తట్టుకుంటుందని నిర్ధారిస్తుంది.

# రోహిత్ శర్మతో ఆడడాన్ని ఇష్టపడుతాను

## అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన శ్రీశాంత్




ముందడుగు హైదరాబాద్: ఐసీసీ మెన్స్ T20 వరల్డ్ కప్ 2024లో రోహిత్ శర్మతో కలిసి ప్రారంభించడంపై శ్రీశాంత్ మాట్లాడుతూ, "యశస్వి జైస్వాల్‌ని చూడటానికి నేను ఇష్టపడతాను" అని పేర్కొన్నారు. క్రికెట్ వీక్షణకు సంబంధించిన శ్రీశాంత్ మాట్లాడుతూ, "విరాట్ కోహ్లి మూడవ స్థానంలో (నంబర్ 3) వస్తున్నందున ఈ టి 20 ఫార్మాట్‌లో రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్ ప్రారంభిస్తే బాగుంటుంది. ఈ విషయంలో విరాట్ కోహ్లీ వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించే స్వేచ్ఛ యశస్వి జైస్వాల్‌కు ఉంటుంది. నా తర్వాత బ్యాటింగ్ చేసేందుకు విరాట్ భాయ్ (విరాట్ కోహ్లి) ఉన్నాడనే ధైర్యంతో రోహిత్ శర్మ షీట్-యాంకర్ పాత్రను పోషిస్తే, యశస్వి జైస్వాల్ స్వేచ్ఛగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. విరాట్ కోహ్లీ వచ్చి ఇన్నింగ్స్‌ను స్థిరీకరించి స్కోర్‌ను బోర్డుపై ఉంచుతాడు లేదా యశస్వి జైస్వాల్ బౌలింగ్ తర్వాత ఓపెనింగ్ చేయడం, విరాట్ కోహ్లి వచ్చి రోహిత్ శర్మతో ఆటను ముగించడం వంటివి ఏమీ ఇబ్బంది కలిగించవు" అని అభిప్రాయపడ్డారు.

ముందడుగు
మంగళవారం, 25-6-2024, హైదరాబాద్

# ప్రయాణీకుల వస్తువుల బాధ్యత కూడా రైల్వేదే

- రైళ్లో చోరీకి గురైన ప్రయాణీకురాలి లగేజీ
- నిర్లక్ష్యానికి రైల్వేకు లక్ష రూపాయల జరిమానా




ముందడుగు రైల్వే:
ఢిల్లీకి చెందిన రైల్వే ప్రయాణికురాలి లగేజీ చోరీకి గురైన విషయంలో వినియోగదారుల కమిషన్ సేవల్లో నిర్లక్ష్యం, లోపాలు ఉన్నాయని భారతీయ రైల్వేకు రూ.లక్ష జరిమానా విధించింది. లగేజీ కోల్పోయిన బాధితురాలికి మొత్తం రూ.1.08లక్షలు చెల్లించాలని సంబంధిత జనరల్ మేనేజర్‌ను ఆదేశించింది. ఢిల్లీకి చెందిన ఓ ప్రయాణికురాలు 2016 జనవరిలో మాల్వా ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. ఈ క్రమంలో ఝూన్సీ నుంచి గ్వాలియర్ స్టేషన్ల మధ్య ఆమె బ్యాగు చోరీకి గురయ్యింది. అందులో రూ.80వేల విలువైన వస్తువులు ఉన్నాయని పేర్కొంటూ వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసింది. సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణంతోపాటు ప్రయాణికులు, వారి వస్తువుల భద్రత కూడా రైల్వేదేనని ఆమె వాదించింది. ఈ పిటిషన్‌ను జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విచారించింది. ఫిర్యాదుదారు దిల్లీలో రైలు ఎక్కినందున.. ఇండోర్‌కు చేరే వరకు అది తమ పరిధిలోకే వస్తుందని పేర్కొంది. అంతేకాకుండా జనరల్ మేనేజర్ ఉన్న ప్రదేశం కూడా తమ పరిధిలోనిదే అని చెప్పింది. లగేజీ కోల్పోయింది మొదలు ఎఫ్ఐఆర్ నమోదు వరకు అనేక చోట్ల తిరగాల్సి వచ్చిందని పేర్కొంది. ఈ వ్యవహారం మొత్తంలో అధికారుల తీరుతో ఆమె అనేక ఇబ్బందులు పడ్డారని, చట్టపరమైన హక్కుల కోసం అనేక వేధింపులకు గురయ్యారని అభిప్రాయపడింది.

ప్రయాణికురాలు తన వస్తువుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని, లగేజీ కోసం ప్రత్యేకంగా ఎటువంటి బుకింగ్ చేసుకోలేదని రైల్వేశాఖ చేసిన వాదనను కమిషన్ తోసిపుచ్చింది. ఈ విషయంలో భారతీయ రైల్వే నిర్లక్ష్యం, సేవాలోపం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫిర్యాదుదారు కోల్పోయిన వస్తువుల విలువ రూ.80వేలను తిరిగి పొందేందుకు అర్హురాలని పేర్కొంది. దీంతోపాటు ఆమెకు కలిగిన అసౌకర్యం, మానసిక వేదనకు పరిహారంగా రూ.20వేలు, న్యాయప్రక్రియ ఖర్చుల కింద మరో రూ.8వేలు చెల్లించాలని ఆదేశించింది.

# ఇదో కొత్త మోసం.. కాల్ చేసి భయపెడుతారు

- ఇండియన్ కస్టమ్స్ ఆఫీసర్స్‌గా నటిస్తారు
- బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు




ముందడుగు ప్రత్యేకం:
డిజిటల్ ప్రపంచంలో కొత్త, కొత్త మోసాలు పుట్టుకొస్తున్నాయి. సైబర్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీ పెరిగిన తర్వాత అటాకర్లు కొత్త మార్గాల్లో ప్రజలను మోసం చేస్తున్నారు. ఇటీవల కాలంలో కస్టమ్స్ ఆఫీసర్స్ ముసుగులో సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ ద్వారా ప్రజలను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఒక ముఖ్యమైన పబ్లిక్ అవేర్‌నెస్ కాంపెయిన్ ప్రారంభించింది. ఇండియన్ కస్టమ్స్ ఆఫీసర్స్‌గా నటిస్తూ మోసగాళ్లు చేసే నేరాలను అడ్డుకోవడమే దీని లక్ష్యం.

సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్ ద్వారా బాధితులను భయపెట్టి, డబ్బు కట్టకపోతే శిక్ష పడుతుందని బెదిరించి భారీగా మనీ వసూలు చేస్తారు. అయితే కస్టమ్స్ అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయరని ప్రజలు గమనించాలి. "క్రిమినల్స్ ఇండియన్ కస్టమ్స్ ఆఫీసర్స్‌గా నటిస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేస్తున్నారని న్యూస్ పోర్టల్స్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా తెలిసింది. ఈ మోసాలు ప్రధానంగా ఫోన్ కాల్స్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా జరుగుతున్నాయి. వెంటనే శిక్ష పడుతుందనే భయాన్ని బాధితుల్లో కలిగించి, వారి నుంచి మోసగాళ్లు డబ్బులు కొట్టేస్తున్నారు." అని సీబీఐసీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

## మోసాలకు చెక్ పెట్టడానికి సీబీఐసీ చర్యలు

మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి సీబీఐసీ దేశవ్యాప్తంగా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇస్తోంది. అనుమానాస్పద కాల్స్ లేదా ఎస్ఎంఎస్ ల గురించి ప్రజలను ఎస్ఎంఎస్, ఈమెయిల్స్ ద్వారా హెచ్చరిస్తోంది. సోషల్ మీడియాలో సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న సీబీఐసీ ఆఫీస్‌లు స్థానిక అధికారులు, వ్యాపార సంస్థలతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నాయి.

## మోసగాళ్ల స్కామ్ టెక్నిక్స్

క్రిమినల్స్ కొరియర్ అధికారులుగా నటిస్తారు. కొరియర్‌లో విలువైన వస్తువు వచ్చినట్లు చెబుతారు. అయితే కస్టమ్స్ ఆ ప్యాకేజీని నిలిపివేసిందని, ట్యాక్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తారు. కస్టమ్స్ అధికారులుగా నటించి, ప్యాకేజీలను విడుదల చేయడానికి డబ్బు డిమాండ్ చేస్తారు. ప్యాకేజీలలో మందులు, ఫారిన్ కరెన్సీ, ఫేక్ పాస్‌పోర్ట్, నిషేధిత వస్తువులు, డ్రగ్స్ వంటి అక్రమ వస్తువులు ఉన్నాయని అబద్ధం చెప్తారు. డబ్బు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరిస్తారు. అయితే ఇలాంటి మాటలు నమ్మి మనీ సెండ్ చేయవద్దని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

### ఎలా రక్షించుకోవాలి?

ఇండియన్ కస్టమ్స్ ఆఫీసర్స్ ఎప్పుడూ పర్సనల్ అకౌంట్లకు ట్యాక్స్ చెల్లించమని ప్రజలను ఫోన్, ఎస్ఎంఎస్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించరు. అందుకే అనుమానాస్పద కాల్స్ వస్తే డిస్‌కనెక్ట్ చేయాలి. మెసేజ్‌లు ఇగ్నోర్ చేయాలి. ఎవరైనా ఫోన్ కాల్ చేసి పెనాల్టీలు కట్టాలని అడిగితే అలర్ట్ అవ్వాలి. పాస్‌వర్డ్స్ , సివివి, ఆధార్ నంబర్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దు. మనీ రిక్వెస్ట్ చేసిన వారి గుర్తింపును వెరిఫై చేసుకోకుండా డబ్బు పంపకూడదు. ఇండియన్ కస్టమ్స్ నుంచి వచ్చే ఒరిజినల్ కమ్యూనికేషన్లలో డాక్యుమెంట్ ఐడెంటిటీ నంబర్ ఉంటుంది. దీనిని సీబీఐసీ వెబ్‌సైట్ https://www.cbic.gov.in/లో వెరిఫై చేయవచ్చు. ఫ్రాడ్/చీటింగ్ కేసులను సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930కి రిపోర్ట్ చేయాలి.

# మల్లన్న సేవలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని



ముందడుగు శ్రీశైలం:
శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం న్యాయమూర్తి ప్రియదర్శిని కుటుంబసభ్యులతో శ్రీశైలం విచ్చేశారు. ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల దేవస్థానం ఈఓ పెద్ది రాజు ఏఈఓలు హరిదాసు, మోహన్, స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుటుంబ సభ్యులు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించారు. వారి వెంట సహాయ కార్య నిర్వహణ అధికారులు మరియు వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

ముందడుగు
మంగళవారం, 25-6-2024, హైదరాబాద్

## పర్యాటక శాఖ సంచాలకులుగా ఇలా త్రిపాఠి



ముందడుగు హైదరాబాద్: హైదరాబాద్ రవీంద్ర భారతిలోని పర్యాటక శాఖ కార్యాలయంలో సోమవారం పర్యాటక శాఖ సంచాలకులుగా ఇలా త్రిపాఠి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలోని పర్యాటక రంగాలు దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని అన్నారు.

# వృద్ధుడి పనిని ట్రోల్ చేసిన పోకిరీలు

- అవమానం తట్టుకోలేక వృద్ధుడు ఆత్మహత్య
- దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఘటన



ముందడుగు జాతీయం: కొంత మంది యువకులు.. సరదాకు, ఫేమస్ అయ్యేందుకు తీసిన వీడియోలు, రీల్స్.. ఓ వృద్ధుడి ప్రాణాన్ని తీశాయి. రాజస్థాన్‌లో జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. రాజస్థాన్‌లో జరిగిన ఈ సంఘటన ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బార్మర్ జిల్లాలోని చోహ్‌టాన్ అనే గ్రామానికి చెందిన ప్రతాప్ రామ్‌సింగ్ అనే 70 ఏళ్ల వృద్ధుడు బతుకుదెరువు కోసం చెత్త, ప్లాస్టిక్ ఏరుకుని జీవనం సాగించేవాడు. ఈ క్రమంలోనే చెత్త, ప్లాస్టిక్ సామాన్లు ఏమైనా ఉన్నాయా అని ఇంటింటికీ 3 చక్రాల సైకిల్ మీద వెళ్తూ అడిగేవాడు. అయితే అది చూసిన లోహావత్ గ్రామానికి చెందిన కొందరు యువకులు.. ప్రతాప్ రామ్‌సింగ్ చేస్తున్న పనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియోను చూసి స్థానికులు ప్రతాప్ రామ్‌సింగ్‌ను హేళన చేయడం ప్రారంభించారు. అయితే మొదట్లో ఆ వేధింపులను పట్టించుకోని ప్రతాప్ రామ్‌సింగ్.. తర్వాత వాటి వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యేవాడు.

లోహావత్ గ్రామంలో ప్రతాప్ రామ్‌సింగ్ అందరికీ పరిచయం కావడంతో అందరూ అతడిని బాబాజీ అని పిలిచేవారు. కానీ లోహావత్ గ్రామ యువకులు ప్రతాప్ రామ్‌సింగ్ వీడియోలు తీసి మీమ్స్, రీల్స్‌గా చేసి.. సోషల్ మీడియాలో షేర్లు చేసేవారు. అంతేకాకుండా ప్రతాప్ రామ్‌సింగ్ బండిని కొందరు యువకులు చుట్టుముట్టి.. అల్లరి చేస్తూ.. ఆ బండిని తోస్తూ.. తీవ్రంగా అతడ్ని అవమానించేవారు. పైగా ఆ చేష్టలను వీడియోలు తీసి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారు.

ఈ క్రమంలోనే ఆదివారం కూడా అతడిని కొంతమంది హేళన చేసి అవమానించారు. దీంతో తీవ్రంగా విసిగిపోయిన ప్రతాప్ రామ్‌సింగ్.. అందరూ చూస్తుండగానే పఫ్లోదీ స్టేట్ హైవే వద్ద తన బండిని వదిలేసి.. పక్కనే ఉన్న ఓ చెట్టును ఎక్కాడు. అయితే అతడు ఏం చేస్తున్నాడో అక్కడ ఉన్నవారికి అర్థం కాలేదు. అంతే అదే చెట్టుకు ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి ప్రతాప్ రామ్‌సింగ్ మృతదేహాన్ని కిందికి దించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే తన వీడియోలు వైరల్ కావడం, యువకులు అవమానించడం, ట్రోల్స్, మీమ్స్ ఎక్కువ కావడంతోనే ప్రతాప్ రామ్‌సింగ్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# నిజంగా అంత ధైర్యం చేసిందా?

సీతారామం, హాయ్ నాన్న విజయాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది మృణాళ్ ఠాకూర్. ప్రస్తుతం ఈ అందాలభామ 'పూజా మేరీ జాన్' అనే బాలీవుడ్ సినిమా మాత్రమే చేస్తున్నది. ఇంకొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. తెలుగులో మాత్రం ఏ సినిమాకీ ఓకే చెప్పలేదు. అయితే.. ప్రభాస్ 'కల్కి 2898ఏడి'లో మృణాల్ ఓ ప్రత్యేకమైన పాత్ర పోషించినట్టు తాజా సమాచారం. ఇందులో భైరవగా ప్రభాస్ నటించిన విషయం తెలిసిందే. భైరవ తల్లి పాత్రను ఇందులో మృణాళ్ పోషించిందట. భైరవ చిన్నప్పటి సన్నివేశాల్లో మృణాళ్ పాత్ర కనిపిస్తుందని తెలుస్తున్నది. హీరోయిన్‌గా పీక్స్‌లో ఉండి కూడా ఇలా ప్రభాస్‌కి తల్లిగా నటించడం నిజంగా గ్రేట్ అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. ఈ విషయాన్ని 'కల్కి' టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ప్రచార చిత్రాల్లో కూడా ఎక్కడా మృణాళ్ జాడ లేదు. అయితే.. సినిమాలో మాత్రం ఆమె పాత్ర చాలా కీలకంగా ఉంటుందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో నిజం ఎంతో తెలియాలంటే.. ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

